విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, అక్టోబర్ 2023

క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: మండలంలోని చియ్యేడు గ్రామంలో ఉన్న కరణం కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన చియ్యేడు బళ్లారి దుర్గమ్మ దశరా క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 విజేతగా బ్యాంక్ బ్లాస్టర్స్ టీం నిలవగా తడకలేరు టీం రన్నర్స్ గా నిలిచింది. మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొత్తం ఆరు జట్లు టోర్నీలో పాల్గొనగాబ్ అన్ని జట్లకు కప్ లు, ప్లేయర్స్ కు మెడల్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. టోర్నీ నిర్వహించిన కరణం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, వైసీపీ కన్వీనర్ గోవిందరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో నికిడే పకీర 6వ వర్ధంతి సందర్భంగా భార్య మరియమ్మ, కూతుళ్లు రాణి అల్లుడు రాజారావు, వసంత అల్లుడు అనిల్‌కుమార్, రంగమ్మ మేరీ కుటుంబము అగాపే ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆశ్రమంలో ఉన్న వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలోని మర్తాడు గ్రామంలో ఎస్.సి, కాలనీలో నివాసం ఉంటున్న ఎదురూరు తాతయ్య కుమార్తె లక్ష్మి వివాహాని పదిదివేల రూపాయలను పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమాడుగు కేశవరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో. గార్లదిన్నె మండల ఎస్సీ సెల్ కార్యదర్శి బూడిది కృష్ణ. మాజీ స్టోర్ డీలర్ ఎల్లప్ప. తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైకో పాలనను సాగనంపుదాం

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్రంలో నాలుగున్నరలుగా సాగుతున్న సీఎం జగన్ పాలన సైకోగా మారిందని అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆరోపించారు. విజయ దశమి పండుగను సందర్భంగా జగనాసుర దహనం పేరును కాగితాలలో రాసి మంటల్లో వేసి దహనం చేశారు. ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ అవినీతి, అసమర్ధ పాలనతో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చిన జగన్‌పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వ పతనం తప్పదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని, 2024లో టీడీపీ విజయం ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు అనంతపురం అర్బన్ అధ్యక్షుడు మారుతి కుమార్‌గౌడ్ మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, దేవల్ల మురళి, జెఎం బాషా, గోపాల్‌గౌడ్, నారాయణస్వామి యాదవ్‌పాల్గొన్నారు.

సామాజిక బస్సుయాత్రను విజయవంతం చేయండి..

వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్‌వీ నారాయణ

విశాలాంధ్ర-శింగనమల: సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్‌వీ నారాయణ వైకాపా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శింగనమల నియోజకవర్గం కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుండి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలియజేశారు. శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సుయాత్రకు తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ నర్సాపురం సర్పంచ్ వెంకట రాముడు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల సంఘం బోర్డు ఏర్పాటు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జిల్లా కేంద్రంలోని నడిమి వంక ప్రాంతంలో మంగళవారం ఏఐటీయూసీ అనుబంధం వీధి వ్యాపారుల సంఘం బోర్డును ఏర్పాటు చేశారు. ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, అధ్యక్షుడు రాజేష్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీధి వ్యాపారులకు పటిష్టమైన చట్టం ఉందని ఆ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. నగరంలో వీధి వ్యాపారులకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటుచేసి మౌలిక వసతులు కల్పించాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గేట్ పేరుతో తోపుడు బండి వ్యాపా రుల వద్ద ప్రతిరోజు రూ.20లు వసూలు చేస్తున్నా రని ధ్వజమెత్తారు. వసూల్ చేస్తున్న మొత్తం నుండి 50 శాతం సొమ్మును వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్ట్రీట్ వెండర్స్ యాక్టును తక్షణమే అమలు చేయాలన్నారు. ఎలాంటి హామీలు లేకుండా ముద్ర రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలన్నారు. తక్షణం వీధి వ్యాపారుల వారికున్న హక్కులను పరిరక్షించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున వీధి వ్యాపారులను ఐక్యంచేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా కార్యదర్శి రాజునాగప్ప, వీధి వ్యాపారుల సంఘం నాయకులు రఫీ, చలపతి, రాములమ్మ, యశోదమ్మ, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

కర్మాగారంలో కార్మికుడు మృతి..

టి.మనోజకుమార్(ఫైల్)

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని హరేసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జిందాల్ సావ్ కార్మాగారంలో మంగళవారం ఉదయం కార్మికుడు కన్వేయర్ బెల్టు తగులుకొని తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బొమ్మనహాళ్ ఎస్ఐ శివ తెలిపిన వివరాల మేరకు... కర్ణాటకలోని బళ్లారి పట్టణానికి చెందిన టి.మనోజకుమార్(32) అనే యువకుడు కొత్త కాలంగా జిందాల్ కర్మాగారంలోని పవర్ ప్లాంట్లో బాయిలర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళ వారం ఉదయం కర్మాగారంలో పనిచేస్తుండగా కన్వేయర్ బేల్ట్ ప్రమాదవశాత్తు తగులుకోని కుడికాలు తొడ భాగం వరకు విరిగిపోయింది. గమనించిన తోటి కార్మికులు వెంటనే బళ్లారిలోని మథర్ అనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి తల్లి వరలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహానికి బళ్లారి విమ్స్‌లో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. బాధిత కుటుంబాన్ని జిందాల్ కర్మాగార యజమాన్యం ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

వశికేరప్ప స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే, ఎంపీలు

శాలాంధ్ర-రాప్తాడు: విజయదశమి పండుగను పురస్కరించుకుని రాప్తాడు మండలం మరూరు గ్రామంలో వెలసిన శ్రీ వశికేరప్ప స్వామివారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

అదేవిధంగా గోళ్లవల్లయ్య, పల్లాలప్ప స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వసుపుల హేమావతి, బీసీ సెల్ కన్వీనర్ మరూరు ఆది, చెన్నారెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నారాయణస్వామి, కొండారెడ్డి, ప్రకాష్, కిరణ్ కుమార్, వశికారప్ప స్వామి ట్రస్ట్ చైర్మన్ బుడగ లక్ష్మీనారాయణ, కాపులు, గ్రామ ప్రజలు, యువతులు,మహిళలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

25న పెద్దవడుగూరులో జగనన్నకు చెబుదాం

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఈనెల 25వ తేదీన పెద్దవడుగూరులో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ప్రతివారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా పెద్దవడుగూరు మండల ప్రజల కోసం ఈనెల 25వ తేదీన బుధవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్దవడుగూరులోని టిటిడి కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పెద్దవడుగూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాజకీయాల్లో దుష్ట సంహారం జరిగి సైకో పాలన పోవాలి

- వచ్చే దసరాకు సుపరిపాలన ఖచ్చితంగా అందిస్తాం

- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-రామగిరి: ఆంధ్రప్రదేశ్‌లో కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయాలు నడుస్తున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ దుష్ట సంహారం జరగాలని, వచ్చే వచ్చే దసరాకు సుపరిపాలన ఖచ్చితంగా అందిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో జగనాసుర దహనం కార్యక్రమాన్ని సోమవారం రాత్రి టీడీపీ నేతలు, కార్యకర్తలతో కలసి సైకో పాలన పోవాలని కాగితాలపై రాసి మంటల్లో వేసి దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశరా అంటే నరకాసుర వద కనిపిస్తుందని.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అందుకే తాము కూడా రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న జగనాసురుడు పోవాలని.. సైకో పాలన అంతమొందాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వచ్చే ఏడాదిలోపు ఈ దుర్మార్గ పాలన పోయి.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా సుపరిపాలన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నిజాయితీ, నిర్దోషిత్వాన్ని నిరూపించుకుని బయటకు వస్తారని ఆకాంక్షించారు. అంత వరకు ఈ దుర్మార్గ పాలనపై పోరాటం సాగించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

పేదలకు పూర్తిస్థాయిలో పథకాలు ఇవ్వలేని వైసీపీ ..

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్రంలోని నిరుపేదలకు పూర్తిస్థాయిలో పథకాలు మంజూరు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ రుద్రంపేట క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్‌గౌడ్ విమర్శించారు. మంగళవారం అనంతపురం అర్బన్ రుద్రంపేట టిడిపి కార్యాలయంలో విజయానికి సోపానంగా చెప్పుకునే విజయదశమి పండుగ సందర్భంగా దుర్గామాతకు టీడీపీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గోపాల్‌గౌడ్ మాట్లాడుతూ నాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో పండుగను పేదలు ఇంటిల్లిపాదీ సంతోషంగా జరుపుకునేలా దసరా, సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తోఫా వంటి అనేక కానుకలను, సంక్షేమ పథకాలు ప్రజలకు పంపిణీ చేశామన్నారు. నేటి వైసీపీ ప్రభుత్వం పండుగ కానుకలకు ఎగనామం పెట్టడంతోపాటు రేషన్ బియ్యం కూడా సరిగా ఇవ్వడం లేదని ప్రజలు నిట్టూరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి బోయపాటి బాలప్ప, కుమార్‌నాయుడు, మారుతినాయుడు నెట్టెం కొండయ్య, వడ్డే మురళీ, గంగవరం అంజి, గుత్తా వెంకటేష్, జూటూరు వెంకటేష్, లక్ష్మన్న, నారాయణ స్వామి, చెరు కూరి సుధాకర్, నారాయణస్వామి, ఈడిగ సుజాత పాల్గొన్నారు.

యాడికిలో 'జగనాసుర దహనం'

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సోమవారం జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించినట్లు మండల కన్వీనర్ రుద్రమ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి 45 రోజులు దాటుతున్నా బెయిల్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారన్నారు.అనంతరం సైకో పోవాలి అని రాసిన ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, రామచంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, నీలకంఠారెడ్డి, తాంద్రవిక్రమ్, విజయ్, బొట్టు శేఖర్, ఆదినారాయణ, తిరం పురం నీలకంఠ, దివాకర్‌రెడ్డి, నరసింహ చౌదరి,మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు, రజక శేఖర్, నెట్టికంటి, గంగరాజు పాల్గొన్నారు.

ఉరవకొండలో ఘనంగా విజయదశమి

శమీ వృక్షాన్ని దర్శించుకుంటున్న భక్తులు

విశాలాంధ -ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో సోమ, మంగళవారం రెండు రోజులు పాటు విజయదశమి పర్వదినాన్ని ఘనంగా వైభవంగా జరుపుకున్నారు. చివరిరోజు సోమవారం విజయదశమి పర్వదినం పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడయి. సాయంత్రం భక్తులు శమీ వృక్షం (జమ్మి చెట్టు) దర్శించుకుని పూజలను నిర్వహించారు.ఉరవకొండ పట్టణంలో నర్సమ్మ మఠం సమీపంలో ఉన్న శమీ వృక్షాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయా ఆలయాల ఉత్సవ విగ్రహాలను మేళతాళల మధ్య శమీ వృక్షం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

టిడిపి నాయకుడిపై కేసు నమోదు చేయడం అన్యాయం..

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని టీ కొత్తపల్లి గ్రామ టిడిపి నాయకుడు నరేంద్ర నాయుడుపై యాడికి పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేయడం అన్యాయం అని యాడికి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ చీమకుర్తిలో గ్రానైట్ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న అతను ఎవరో ఫేస్ బుక్కులో పెట్టిన పోస్ట్ కు కామెంట్ చేయడంతో యాడికి వైస్ ఎంపీపీ చెన్నప్ప పోలీసులకు ఫిర్యాదు చేయడం, వెంటనే పోలీసులు కేసు నమోదు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు, యాడికి మండలంలో చాలామంది వైసిపి కార్యకర్తలు, టిడిపి నాయకులు, మహిళలపై నిత్యం ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో అసభ్యంగా పోస్టులు పెడుతున్నారని, వారిపై ఫిర్యాదు చేసిన పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. సామాజిక మాధ్యమంలో ఎవరి అభిప్రాయం వారు తెలపడం తప్పేమీ కాదని, అయితే వ్యక్తిగత విషయాలకు పోకూడదన్నారు. కార్యక్రమంలో తాంద్ర విక్రం, కోడూరు నీలకంఠారెడ్డి, విజయ్, బాలచంద్ర, తదితర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ పీఎస్‌ను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం జిల్లా అడిషనల్ ఎస్పీ హనుమంతు సందర్శించారు. పోలీస్‌స్టేషన్ వెనుక భాగంలో ఉన్న ఆస్తులను క్వార్టర్స్‌ను పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండ పోలీస్‌స్టేషన్ క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని నూతన క్వార్టర్స్ నిర్మాణానికి ఈ వేలం పాటలు కూడా నిర్వహించామని త్వరలోనే కొత్త క్వార్టర్స్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు కూడా తీసుకుంటున్నట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ అర్బన్ సిఐలు ప్రవీణ్‌కుమార్, హరినాథ్ ఎస్సై వెంకటస్వాములు పాల్గొన్నారు.

వైకాపా నాయకుడికి పరామర్శ

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు, నాగిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవలే నాగిరెడ్డి కుమార్తె మాధవి కాన్పు సమయంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న విశ్వేశ్వర రెడ్డి మండల వైస్సార్సీపీ నాయకులతో కలిసి బ్రహ్మణపల్లి లో నాగిరెడ్డి నివాసానికి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి, కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి,నాయకులు సూర్యనారాయణరెడ్డి మోహన్‌రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ హనుమంతరెడ్డి, రామాంజి, రామచంద్రారెడ్డి, రాజశేఖరరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ప్రసాద్, మనోహర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శశికుమార్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

పేదల పెళ్లికి ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం నాగులగుడ్డం గ్రామనివాసి వరికూటి సాలమ్మ వరికూటి హనుమంతు కుమార్తె చాముండేశ్వరి వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజే సిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అనంతరంఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వెన్నెల క్రిష్ణ, దాసరి గంగాధర్, తలారి తిప్పన్న, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు నమ్మవద్దు ..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సంస్థ గత నాలుగేళ్ల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అనాథ శవాలు, ఎవరైనా చనిపోతే వారిని మోయడానికి వారి బంధువులు ఎవరూ ముందుకు రాని సమయాలలో మేము ఉన్నాం అంటూ ఆ నలుగురి పాత్ర పోషిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు నాలుగు రోజులలో ముగ్గురి అంత్య క్రియలు వారి సంప్రదాయ పద్ధతిలోనే నిర్వహించినట్లు చెప్పారు. అంత్యక్రియల కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి,ధృవ నారాయణ, నరసింహ, కావలి సుధాకర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, అక్టోబర్ 2023

సీఐ కార్యాలయంలో ఆయుధ పూజ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయుధ పూజ నిర్వహించారు. దుర్గామాత చిత్రపటానికి సీఐ ఎతీంద్ర, ఎస్సై వంశీకృష్ణ పోలీసులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయుధాలు వాహనాలకు పూజ చేశారు. దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలు ప్రశాంతంగా సంతోషంగా ఉండాలని, సిఐ, ఎస్ఐ ఆకాంక్షించారు.

తేదేపా నాయకుల హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండల కేంద్రంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తలపెట్టిన 'మనం చేద్దాం జగనాసుర' దహన కార్యక్రమంలో ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, తుమ్మల నాయుడును పాల్గొనకుండా పోలీసులు మంగళవారం ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధి కృషి చేస్తాం ..

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆంధ్రప్రదేశ్లో ఆర్యవైశ్యుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఏపీ ఆర్యవైశ్యుల పొలిటికల్ చైర్మన్ కోటా సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కోట కాంప్లెక్స్‌లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభలో ధర్మవరంకు చెందిన సాయి ప్రసాద్‌ను ఉమ్మడి జిల్లాల జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేశారు అన్నారు. సాయి ప్రసాద్‌కు ఎంపికైనట్లు నియామకపత్రం అందజేసినట్లు చెప్పారు.

టిడిపి నాయకుల హౌస్ అరెస్ట్ దారుణం

- సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన, జగనా సుర దహనకార్యక్రమాన్ని అడ్డుకోవడంలో భాగంగా సోమ వారం, ముదిగుబ్బ మండల టిడిపి నాయకులను స్థానిక పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి గృహ నిర్బంధం చేయడం దారుణమని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీని వాసులు ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లా డుతూ తెదేపా నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం నెలన్నర కిందట అక్రమంగా అరెస్ట్ చేసి,రాజమండ్రి జైల్లో పెట్టిన నేపథ్యంలో ఆ అరెస్టును వ్యతిరేకిస్తూ, టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. సైకో ముఖ్యమంత్రి పోవాలి అనే పదాలు రాసిన పోస్టర్లను తగలబెడుతూ, జగనా సుర దహన అనే కార్యక్రమాన్ని, సోమవారం టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముదిగుబ్బ మండలంలో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో భాగంగా స్థానిక పోలీసులు, మండల టిడిపి నాయకులను సోమవారం సాయంత్రమే హౌస్ అరెస్టు చేసి, బయటకు రానివ్వకుండా చేయడం అత్యంత అమానుషమని సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాను రెండోసారి అధికారంలోకి రావడానికి, ప్రతిపక్ష నాయకులను భయపెట్టి, హింసిస్తూ, అక్రమంగా అరెస్ట్ చేస్తూ,రాబోయే ఎన్నికల్లో వారిని పాల్గొనకుండా చేయడానికి కుట్రలు, కుతంత్రాలు, చేస్తున్నాడని చల్లా శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం జగన్ తన నిరంకుశ ధోరణిని విడనాడి రాష్ట్రంలో పరిపాలనపై దృష్టి పెట్టి తద్వారా ప్రతిపక్షాలకు కూడా రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని ముఖ్యమంత్రికి హితవు పలికారు.

ఘనంగా శిరిడీ సాయిబాబా పుణ్యతిథి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీ శిరిడీ సాయిబాబా దేవాలయంలో మంగళవారం అర్చకులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా సమాధి అయి 105 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బాబా విగ్రహానికి ప్రత్యేకమైన పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాయిబాబా విగ్రహాన్ని ప్రత్యేక పూలమాలతో అలంకరించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తొలుత పంచామృత అభిషేకము, జలాభిషేకం కూడా అర్చకులు నిర్వహించారు. అనంతరం సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా బాబా జీవిత చరిత్రను కమిటీవారు వివరించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యప్రకాష్, కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి హేమంత్ కుమార్‌తో పాటు సభ్యులు సూర్యనారాయణ, టి సి.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు దేవాలయాలలో ఈనెల 15 నుండి 23వ తేదీ వరకు 9 రోజులు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ, దాతల ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా శరన్నవ రాత్రి మహోత్సవ వేడుకలు కనుల పండువగా ముగిశాయి. సాలే వీధిలో గల పుట్లమాంబ ఆలయములో తొమ్మిది రోజులు పాటు పార్వతీదేవి, అన్నపూర్ణేశ్వరీ దేవి, మీనాక్షి దేవి, రాజరాజేశ్వరీ దేవి,మహాలక్ష్మీదేవి, గాయత్రీ దేవి, సరస్వతి దేవి, దుర్గా దేవి, చివరి రోజు సోమవారం కాళికా మాత వెండి కవచ అలంకరణతో భక్తాదులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృతా భిషేకం, వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. పల్లకిసేవ, ఉయ్యాల ఉత్సవం ఆకట్టుకున్నాయి.

లక్ష్మీ నగర్ రాజేందర్ నగర్‌లో వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో తొమ్మిది రోజుల అలంకరణలో బాల త్రిపుర సుందరీ దేవి, గౌరీదేవి, అన్నపూర్ణేశ్వరీ దేవి, మహాలక్ష్మి దేవి, లలితా దేవి, సరస్వతి దేవి, రాజా రాజేశ్వరి దేవి, దుర్గాదేవి అలంకరణతో పాటు చివరి రోజు సోమవారం శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి అలంకరణలో భక్తాదులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారిని గ్రామోత్సవంలో భాగంగా పట్టణంలో ఊరేగించారు.

క్రికెట్ టోర్నీ విజేత చోళసముద్రం

విశాలాంధ్ర-లేపాక్షి: దసరా పండుగను పురస్కరించుకుని మండలంలోని చోళసముద్రం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. సోమవారం ఫైనల్ మ్యాచ్ లేపాక్షి, చోళసముద్రం జట్టు మధ్య జరిగింది. ఈ పోటీల్లో చోళసముద్రం జట్టు విన్నర్గా లేపాక్షి జట్టు రన్నర్‌గా విజయం సాధించారు. క్రికెట్ టోర్నమెంట్ విజయం సాధించిన విన్నరుకు రూ.7 వేలు, రన్నర్‌కు రూ. 4 వేలు చొప్పున చోళసముద్రం గ్రామానికి చెందిన రామనందన్ బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, అనీల్, అశోక్, చెన్నక్రిష్ణ, గంగారాజు, ఈశ్వర్, తిప్పన్న, చెన్నప్ప పాల్గొన్నారు.

అరాచకాలకు చరమగీతం పాడండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: జగన్నాసుని అరాచక పాలనకు చరమగీతం పాడాలని జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు టీడీపీ మండల కన్వీనర్ రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ తెలిపారు. కొత్త చెరువులోనే నాలుగు రోడ్ల కూడలిలోనే ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు దసరా పండుగ సందర్భంగా జగన్నాసుని కరపత్రాలను మంటల్లో వేసి వాటిని దగ్ధం చేశారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నాగేందర్ ప్రసాద్, బోయరాజు, ఆలకుంట శ్రీనివాసులు, చంద్రమోహన్, సైకిల్ షాప్ బాబా, ఐస్ వెంకటేష్, కేశప్ప, పెద్దన్న, రాధా తదితరులు పాల్గొన్నారు.

గుడిసెల్లోనే దసరా పండుగ..

హిందూ ముస్లింలు సమైక్య భోజనాలు..

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలో ఇంటి స్థలాల కోసం కోడూరు పొలం సర్వేనెంబర్ 805 లో జగనన్న లేఅవుట్‌లో పేదలు వేసుకున్న గుడిసెలలో దసరా పండుగ సంబరాలు పలువురిని ఆకట్టుకున్నాయి. హిందూ ముస్లీంలు ఐక్యంగా సమిష్టిగా దసరా పండుగ వేడుకలు చేపట్టారు. గుడిసెల ముందు ముగ్గులు వేసి తోరనాలు కట్టారు. తొలిత లేఅవుట్ లో సిపిఎం జెండాను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ ఆవిష్కరణ చేశారు. ఇంటి స్థలాల సాధ కోసం పేదలు చేస్తున్న పోరాటం జిల్లాకే ఆదర్శం అని అన్నారు. విజయదశమి అంటే రాక్షసులపై ప్రజల విజయమని ఆ శుభదినం అని ఆ స్ఫూర్తితో ఎర్రజెండాను ఎగరవేసి పేదలు ఇంటి స్థలాల సాదనవైపు ముందుకు వెల్లడం శుభసూచికం అని అన్నారు. పేదలందరికి ఇంటి పట్టాలు ఇచ్చే వరుకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. గుడిసెల్లో దసరా సందర్భంగా హిందూ ముస్లీం క్రిష్టియన్ సోదరలు ఐక్యమత్యంగా వంటకాలు చేసి సహబంతి భోజనాలు చేశారు. తిరునాళ్ల వాతావరణం నెలకొంది చిన్నారుల డ్యాన్స్ ప్రత్యేకంగా ఆకర్శించింది. రాత్రి సాసుల చిన్నమ్మ నాటికను ఏర్పాటు చేశారు. బిన్నత్వంలో ఏకత్వం ఉట్టిపడేలా హిందూ ముస్లీం సోదరలు మతాలు కులాలకు అతీతంగా అందరూ కలిసి వంటకాలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామీణ సాంప్రదాయం అనేక సంవత్సరాలుగా మరిచిపోయామని, ఇప్పుడు ఈ వేడుకలు మునుపటి సంస్కృతిని గుర్తు చేశాయన్నారు.

చిన్నారుల డాన్స్ ఆకట్టుకుంది. అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్,వ్యకాసం జిల్లా కార్యదర్శి పెద్దన్న,అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ,సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షుడు లక్ష్మినారాయణ, చందు, సదాశివరెడ్డి, రహంతుల్లా, రియాజ్, వేణు, మణి,శివ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం ఈనెల 15వ తేదిన ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు సోమ, మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి పర్యవేక్షణలో దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు చేశారు. దుర్గా శివపార్వతులను ఊరేగించారు. నంది విగ్రహం వద్ద శమీవృక్షానికి ప్రత్యేకంగా పూజలు చేశారు. చోళసముద్రంలో చౌడేశ్వరిదేవి అమ్మవారిని ఊరేగింపు వద్ద శమీవృక్షం వద్ద పూజలు చేశారు. గ్రామానికి చెందిన సమాజ సేవకుడు కరణం రామానందన్ ఆధ్వర్యంలో పెద్ద

ఎత్తును అన్నదానం చేసారు. గ్రామ పెద్దలు ఎన్ఆర్ఐ కేశవమూర్తి, మండల కన్వీనర్ నారాయణస్వామి. ప్రభాకర్రెడ్డి. రామానందన్ బృందం పాల్గొన్నారు. పి.సద్లపల్లిలో అశ్వత్తనారాయణస్వామి, కల్లూరులో చెన్న కేశవస్వామి ఊరేగింపు వేసి పూజలు నిర్వహించారు.

శ్రీగిరి శక్తిపీఠంలో ..

విశాలాంధ్ర-పెనుకొండ: చంద్రగిరి గ్రామం నందు వెలసిన శ్రీగిరి శక్తి పీఠం మహేశ్వరి అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి నవరాత్రి ఉత్సవ ఉత్సవాలలో భాగంగా దేవేంద్ర స్వాముల వారి వేద పండితుల సమక్షంలో అనేక కార్యక్రమాలు జరిగాయి 108 మందికి ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చారు ఉదయం నుంచి హెూమాలు, యజ్ఞలు, మహా పూర్ణాహుతి, వీరగాసి వీరభద్రుడు భద్రకాళి మహిషాసుర మర్దినినీ గ్రామోత్సవం, తెప్పోత్సవం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శ్రీగిరి శక్తి పీఠం నందు ఆయుర్వేదిక ఆసుపత్రికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీటీడీ అర్చకులు భార్గవాచారి శ్రీ పీఠాధిపతి వేణు స్వామి పాల్గొన్నారు.

హాకీ క్రీడలో ఆంధ్రప్రదేశ్ జట్ల విజయ కేతనం పట్ల హర్షం

విశాలాంధ్ర-ధర్మవరం: తమిళనాడులో జరుగుతున్న మొదటి సబ్ జూనియర్ బాలుర , బాలికల హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో బాలికల విభాగంలో మొదటి స్థానం, బాలుర విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన హాకీ ఆంధ్రప్రదేశ్ జట్లను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, సత్యసాయి జిల్లా సెక్రటరీ బి.సూర్య ప్రకాష్ హాకీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బీ.వీ. శ్రీనివాసులు గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్ వళ్లెం వేణుగోపాల్ వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రటరీలు అరవింద్ గౌడ్,చందు, మారుతి, కిరణ్, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ రాష్ట్ర జట్టులో సత్యసాయి జిల్లాకు చెందిన బాలుర విభాగంలో ఒకరు బాలికల విభాగంలో ఇద్దరు పాల్గొన్నారని తెలిపారు.

సాయిబాబా గుడిలో అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ధర్మారంలోని అభిమానులు ఫ్యాన్స్ వారు పట్టణంలోని సాయి నగర్లో గల సాయిబాబా గుడిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సుధాకర్, వినయ్, ఆనంద్, సాహిద్, చిన్న ,వర్ధన్, మన్సూర్ గ్రూప్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజును ఈ విధంగా అన్నదాన రూపంలో నిర్వహించుకోవడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికే సినీ హీరో ప్రభాస్ ఎంతోమంది అనాథలను, పేదలను, పేద విద్యార్థులను ఆదుకున్నారని, ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌ను సద్వినియోగం చేసుకోండి

లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీదారులు



విశాలాంధ్ర-ధర్మవరం: ప్రధానమంత్రి యోజన పథకం ద్వారా భారత ప్రభుత్వం అర్హులైన మహిళలకు ఉచితంగా "ఉజ్వల గ్యాస్ ఏజెన్సీ కనెక్షన్" ఇవ్వబడుతుందని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్.పీ గ్యాస్ నిర్వాహకులు- గోవిందు చౌదరి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ కుటుంబంలో ఎవరికైనా సరే వాహనం ఉండరాదని, పక్కా ఇల్లు ఉండరాదని, ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండరాదని, ఆదాయ పన్ను చెల్లింపు వారు కాకుండా, ఐదు ఎకరాలు పైబడి వ్యవసాయ భూమి వారు కాకూడదని, రిఫ్రిజిరేటర్ కలిగి ఉండరాదని, నెలకు రూ.10 వేల పైబడి ఆదాయం కలిగి ఉండని వారు అర్హులని తెలిపారు. అర్హులైన వారు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మూడు రేషన్ కార్డు, మహిళా ఆధార్ కార్డు, మహిళా బ్యాంకు పాస్బుక్, నివాసం తెలియజేయు జిరాక్స్, రేషన్ కార్డులో గల కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్సు తీసుకొని రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు లక్ష్మీ ఎంటర్ప్రైజెస్- హెచ్.పీ గ్యాస్, కోర్టు రోడ్డు, ధర్మవరం.. నేరుగా సంప్రదించవచ్చునని లేనియెడల 974299339కు గాని 9550692545కు గాని సంప్రదించవచ్చునని తెలిపారు.

ఘనంగా ఆయుధ పూజ, దసరా వేడుకలు

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఆయుధ పూజ, దసరా వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామివారి ఆలయంలో మంగళవారం విజయదశమి పురస్కరించుకొని స్వామివారిని నూతన వస్త్రలతో అలంకరించి సుగంధ ద్రావ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. విద్యాగణపతి, వేలాయుధ సుబ్రహ్మణ్యంస్వామి ఉపాలాయాల్లో నిర్వాహకులు పచ్చార్ల ఆంజినేయులునాయుడు దీపదూప నైవేద్యం సమర్పించి నిర్వహించారు.

In The Court Of The Senior Civil Judge : Dharmavaram

I.P. 39/2022

Between :-

K. Sudhakar .... Petitioner

And

Dasari Adinarayana and 56 others ......

Respondants Notice To Respondants R8, R10, R13, R16, R17, R21, R23 to 26, R28, R31, R37, R42, R49, R56

R8 - Kandlapalli Ranganath, S/o Not Known, age 55 Years, Residing at D.No. 7/132, Madhava Nagar, Dharmavaram.

R10- Pola Sreenivasulu, S/o Pola Pedda Venkataramudu, aged about 48 years, D.No. 14/214, P.R.T. Street, Dharamvaram.

R13- Pujari Danunjaya, S/o Not known, aged about 55 years, Residing at D.No. 28/471, Rajendra Nagar, Dharmavaram.

R16- Beere Eswaraiah, S/o Not known, aged 55 years Residing at D.No. 13/249-1, Kothapeta, Dharamavaram.

R17- Koppala Sreenivasulu, S/o Muneppa, age 45 years D.No. 7/155-2, Madhava Nagar, Dharmavaram.

R21- Kata Chiranjeevi S/o Gopal, age 45 years, D.No. 3/260, Santhi Nagar, Dharamvaram.

R23- Chintha Adinarayana, S/o Rangappa, age 55 Years, D.No. 6/58-3, Kesava Nagar, Dharmavam.

R24- Mukthapuram Chinthalappagari Mallikarjuna, S/o Not known age 48 years, Medapuram Village, C.K.Palli Mandal.

R25- Devangam Adinarayana, S/o Not known, Medapuram Village, C.K.Palli Mandal.

R26- Anil Kumar, S/o Not known, age 55 years, Medapuram Village, C.K.Palli Mandal.

R28- Dandu Prasad, S/o Not known, age 52 years, Medapuram Village, C.K.Palli Mandal.

R31- Pujari Sreenivasulu, S/o Not known, age 50 years, D.No. 8-246, Gandhi Nagar, Dharmavaram

R37- G.V. Nagaraju, S/o Not known, age 60 years, D.No. 15,580, P.R.T. Street, Dharmavaram.

R42- Rama Krishna, S/o Not known, age 50 Years, D.No. 13/294-1, P.R.T. Street, Dharmavaram.

R49- Sreeramulu, S/o Not known, D.No. 27-3-323/A, Muddireddi Palli, Hindupur.

R56- A.Balaji, S/o Not known, D.No. 27/8-564-33A-6, Dhan Road, Near Rajeswari Function Hall, Muddireddi Palli. Hindupur.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 27-11-2023వ తేదిన ఉదయం 10-30గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా కాని లేదా వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 27-11-2023

ఇట్లు
జి.నాగరాజు
అడ్వకేట్ - ధర్మవరం.
సెల్ నెం. 9985831695.

మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-మడకశిర : మడకశిర మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర మంచి మనసును చాటుకున్నారు.మున్సిపాలిటీలో పనిచేసే 40 మంది కార్మికులకు దసరా పండుగ సందర్భంగా కార్మికులందరికీ నూతన వస్త్రాలను అందించారు. మునిసిపల్ కార్మికుల వలనే పట్టణంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటూ ఆనందంగా పండుగలను జరుపుకుంటున్నారని అన్నారు.మున్సిపల్ కార్మికులను పట్టణంలోని ప్రజలందరూ తమ సొంత ఇంటి మనుషుల్లాగే భావించాలనే ఉద్దేశంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర పేర్కొన్నారు.ఈ దసరా పండుగను మా ఇంట్లో ఈ సంవత్సరం జరుపుకోకుండా దసరా పండుగకు అయ్యే ఖర్చును కార్మికుల వస్త్రాల కోసం వినియోగించామని కార్మికుల సంతోషంలోనే నిజమైన పండుగ కనిపించిందని ఆనందం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా వస్త్రాలను అందిస్తున్న కౌన్సిలర్‌కు మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తుల సందడితో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు దేవాలయాలలో దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు సోమ, మంగళ వారాలలో వైభవంగా నిర్వహించారు. వాసవి దేవాలయంలో అమ్మవారు శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా సేవాకర్తలుగా ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సం స్థలు నిర్వహించాయి. సాయంత్రం శ్రీ అన్న మయ్య సేవా మండలి వారిచే కేరళ పంచమ సింగారి వాయిద్యము, నృత్య కార్యక్రమాలు, అన్నమయ్య సంకీర్తన కార్యక్రమాలు అధ్యక్షులు పోరల్ల పుల్లయ్య ఆధ్వర్యం లో జరిగాయి. కాంతారా నృత్య ప్రదర్శన, వెండి రతం, యువజన సంఘం అవినాష్ బృందం ఆధ్వర్యంలో షేరిమేళా కార్యక్రమం, గొడుగుల ఊరేగింపు జరిగాయి. మంగళవారం వసంతోత్సవ కార్యక్రమం, తదుపరి ఉయ్యాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ వారు పాల్గొన్నారు.

శ్రీనివాసనగర్ (గుడ్డి బావి) వీధిలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల వేడుకలు సోమవారం, మంగళవారం అత్యంత వైభవంగా అర్చకులు రాజేష్ ఆచార్యులు మోహన్ స్వామి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించి, తదుపరి సాయంత్రం స్వామివారు విశ్వరూప అలంకారణంలో విశేష పూజలు చేశారు. సేవాకర్తలుగా సంకు వరలక్ష్మి,సంకు నాగరాజు, జ్ఞానప్రసన్న, జ్ఞాన ఐశ్వర్య, పాండురంగ, సువర్ణ, జోష్ణ, కమల, సాయి వ్యవహరించారు.

గాంధీ నగర్ లో గల శ్రీ చౌడేశ్వరీ దేవాలయంలో ఉయ్యాలోత్సవము కార్యక్రమాన్ని అధ్యక్షులు రంగం ఆదినారాయణ, కార్యదర్శి నీలూరి నారాయణస్వామి, డైరెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. తదుపరి మంగళవారం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు హంస పూల పల్లకిలో, ప్రత్యేక దివ్య రథములో శ్రీ చౌడేశ్వరీ దేవిని గ్రామోత్సవంగా పట్టణ పురవీధులలో ఊరేగిం చారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారు శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ భక్తాదులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధ నాథం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, కోశాధికారి డివి వెంకటేశులు (చిట్టి) ఉప కార్యదర్శి బండి నాగ రాజు పాల్గొన్నారు.

సాలే వీధిలో గల అంబాభవాని దేవాలయంలో ఆలయ కమిటీ, స్వకుల సాలె సమాజం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దసరా శరన్నవరాత్రుల ముగింపు వేడుకలను నిర్వహించారు. అమ్మవారికి అర్చకులు పూజలు, అభిషేకాలు నిర్వ హించిన తదుపరి సాయంత్రం శ్రీ వెండి కవచ అలం కరణలో దర్శనమిచ్చారు. ప్రసాద, పూల అలంకరణ దాత లుగా జూజూరు రాజేష్, కీర్తిశేషులు గైక్వాడ్ నరసింహులు, కీర్తిశేషులు జయలక్ష్మి బాయి- ముంబై ఉభయ దాతలుగా పలువురు వ్యవహరించారు.

సాలే వీధిలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో సోమ వారం వైభవంగా దసరా శరన్న రాత్రుల ముగింపు మహోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అర్చకులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ పెద్దమ్మ తల్లిగా దర్శనమిచ్చారు. పెద్దమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి పట్టణ పుర వీధుల గుండా గ్రామ ఉత్స వాన్ని నిర్వహించారు. సేవాకర్తలుగా బుగ్గ ప్రభాకర్, సరోజ, తలారి సంజీవ్, రేణుక వ్యవహరించారు.

పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పర్వతయ్య, డైరెక్టర్లు, దాతల నడుమ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచామృతాభిషేకం, కుంకుమార్చన, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. సాయంత్రం దుర్గమ్మ తల్లి అమ్మవారు భక్తాదులకు శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో 9వ రోజు సోమ వారం స్వామి, అమ్మవారు గ్రామోత్సవ అలంకారంలో అలంకరణలో దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా జగ్గా సురేఖ జగ్గా లోకనాథ్ జగ్గా రోహిత్, జగ్గా హర్షిల్-(చెర్లోటి-యూఎస్ఏ) వారు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం, వైస్ చైర్మన్ కుంద చౌడయ్య, ఆలయ ఈవో వెంకటేశులు పాల్గొన్నారు.

కొత్తపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి

ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు సోమవారంతో అంగరంగ వైభవంగా ముగించారు. అర్చకులు సుదర్శన ఆచార్యులు, సునీల్‌కుమార్ ఆచార్యులు, ఆలయ దేవస్థానం కమిటీ, దాతల ఆధ్వర్యంలో స్వామివారికి, అమ్మవారికి క్షీరాభిషేకము నిర్వహించారు. అమ్మవారు లలితా దేవి అలంకరణ విజయేశ్వరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ దేవస్థానం కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞాన బోధ సభా ట్రస్ట్ సభ్యులు మేటికల కుళ్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబశివ, రంగా శ్రీనివాసులు, గుద్దిటి రామాంజనేయులు, సాగ సురేష్, బెల్లే నాగప్ప పాల్గొన్నారు.

గాయత్రీ దేవాలయంలో శరన్నవ రాత్రి వేడుకలు ముగిశాయి. గాయత్రీదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో